సాక్షి
కుమురం భీం

సోమవారం । 15 । జూలై । 2024



కొత్త కొత్తగా.. 8లో▸
ఇంటర్మీడియెట్ తరగతులు ప్రారంభమయ్యాయి. జీవితాన్ని మలుపుతిప్పే ఇంటర్‌లో ఆకర్షణకు గురైతే భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.



పకడ్బందీగా 'మధ్యాహ్న భోజనం'
వంట ఏజెన్సీ నిర్వాహకులకు ప్రతీనెల 10లోగా గౌరవ వేతనాలతో పాటు, బిల్లులను సైతం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 9లో▸

వాతావరణం
గరిష్టం/కనిష్టం
31.3 /25.4
ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంటుంది. ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరుగుతాయి. రుతు పవనాల ప్రభావంతో చాలాచోట్ల వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

జీవో 10 రద్దు చేసేవరకు పోరాడుతాం



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న రాజేందర్

ఆసిఫాబాద్‌అర్బన్: అంగన్‌వాడీలకు నష్టం కలిగించే విధంగా ఉన్న జీవో 10 రద్దు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ స్పష్టం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు తలపెట్టిన సమ్మె ఆదివారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెలో భాగంగా నేడు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిర్వహించనున్న ధర్నాలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మడావి గంగా, మణి, జంగుబాయి, తార, హీరాబాయి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీల్లో అవకాశం కల్పించాలి

కెరమెరి: ఇంటర్ విద్యలో కాంట్రాక్టు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ 2023 మేలో రెగ్యులర్ అయిన మూడువేల మందికి బదిలీల్లో అవకాశం కల్పించాలని లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఉన్నచోటనే రెగ్యులర్ చేశారని, అందుకు జనరల్ బదిలీలతో పాటు నూతనంగా రెగ్యులర్ అయిన మాకు బదిలీ అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో శ్రీనివాస్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ఎస్పీ శ్రీనివాసరావ్

ఆసిఫాబాద్‌అర్బన్: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు అధికంగా కురుస్తున్నందువల్ల ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుందని, జిల్లా ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరద ఇలాగే కొనసాగితే జిల్లాలోని అడ ప్రాజెక్టు గేట్లను ఏక్షణమైనా ఎత్తే అవకాశం ఉందని, దిగువ ప్రాంత ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు ఉప్పొంగే రహదారుల్లో ప్రయాణాలను మానుకోవాలన్నారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్ప్, బ్లూకోల్ట్స్ సిబ్బందితో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. వర్షాలకు విద్యుత్ స్తంభాలకు ఎర్తింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి షాక్‌కు గురయ్యే అవకాశం ఉందని, విద్యుత్ సరఫరాలో లోపం ఉంటే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాల కారణంగా ఏదైనా విపత్కర సమస్య తలెత్తితే లోకల్ పోలీస్ అధికారులకు, లేదా డయల్-100కు సమాచారం అందిస్తే తక్షణమే సహాయకచర్యలు చేపడతామని ఎస్పీ పేర్కొన్నారు.

అరెస్టు సరికాదు

కెరమెరి: ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న డీఎస్సీ పరీక్షను నిలుపుదల చేయాలని కోరుతూ విద్యార్థులు నేడు హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన ధర్నాకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం సరికాదని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ అన్నారు. ధర్నాకు వెళ్తున్న నాయకులను ఆదివారం కెరమెరి పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఆయన వెంట రాథోడ్ ధన్‌రాజ్ ఉన్నారు.

సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

కాగజ్‌నగర్ రూరల్: జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 18న చేపట్టనున్న పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎటుకూరి శ్రీనివాసరావు , ఆడె ప్రకాశ్ అన్నారు. ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.500తో క్రియాశీల సభ్యత్వం చేయడం ద్వారా రూ.200 సంక్షేమ నిధికి జమ అవుతాయన్నారు. అకాల మరణం సంభవిస్తే సంఘం తరపున రూ.లక్ష సంక్షేమ నిధి నుంచి అందించనున్నట్లు తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్సన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. బిక్షపతి, అనిల్‌కుమార్, యాదగిరి, మోహన్ పాల్గొన్నారు.

జోరుగా జూదం





వాంకిడి మండలానికి చెందిన ఓ యువకుడు సురేశ్ (పేరు మార్చాం) రెండు సంవత్సరాలుగా ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ జూదానికి బానిసయ్యాడు. తెలిసిన మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యుల వద్ద దాదాపు రూ.40 లక్షల వరకు అప్పు చేసి జూదం ఆడాడు. ఈ క్రమంలో అప్పులు ఇచ్చిన వారు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేస్తుండడంతో కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ఒక్క సురేశ్ మాత్రమే కాదు జిల్లాలో ఇలాంటి వారు ఎంతో మంది జూదంతో నష్టపోతున్నారు.

- జిల్లాలో విచ్చలవిడిగా పేకాట
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు
- లాభపడుతున్న నిర్వాహకులు
- ఆర్థికంగా నష్టపోయి ఛిన్నాభిన్నం అవుతున్న పేద కుటుంబాలు

తిర్యాణి: కష్టపడకుండా ఈజీగా మనీ సంపాదించాలన్న ఆలోచనతో జిల్లాకు చెందిన యువకులు జూదానికి బానిసై కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారు. మొదట సరదాగా కోసం ప్రారంభిస్తూ క్రమంగా జూదం (పేకాట)కు బానిసలైపోతున్నారు. దీంతో ఉన్న స్థిర, చరాస్తులు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్నారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో జూదం(పేకాట) జోరుగా సాగుతోంది. పోలీసులు అడపాదడపా పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి కొంతమంది పేకాటరాయుళ్లను పట్టుకుంటున్నప్పటికీ వారు ఈ వ్యసనాన్ని వదులుకోలేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ గ్రామ శివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.13,800 నగదు స్వాధీనం చేసుకున్నారు.

చేతులు మారుతున్న నగదు
ఐదుగురి నుంచి పదిమంది వరకు గుంపుగా ఏర్పడి రహస్య ప్రాంతాల్లోకి వెళ్లి పేకాట ఆడుతున్నారు. ముఖ్యంగా జిల్లాలోని వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, గోలేటి, రెబ్బెన, తిర్యాణి, తదితర ప్రాంతాల్లో ఈ జూదం ఎక్కువగా కొనసాగుతోంది. పేకాట ఆడేందుకుగానూ కొన్నిచోట్ల వ్యసనపరుల వద్ద మినిమం రూ.10 వేలు, మరికొన్ని ప్రాంతాల్లో రూ.25 వేలు డిపాజిట్ చేస్తేనే ఆట ఆడేందుకు నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో పేకాట స్థావరం వద్ద రోజుకు లక్షల రూపాయల నగదు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. అయితే వాంకిడి, గోలేటితో పాటు మరికొన్ని ప్రాంతాలల్లో పేకాట రాయుళ్లను స్వేచ్ఛగా జూదం ఆడించడమే లక్ష్యంగా కొంతమంది వ్యక్తులు నిర్వాహకులుగా మారి పంట పొలాలు, మామిడి తోటలు, సమీప అటవీ ప్రాంతాలను స్థావరాలుగా ఏర్పాటు చేసుకుని దందా కొనసాగిస్తున్నారు. ఒక్కో ఆట దాదాపు 20 నిమిషాల నుంచి 30 నిమిషాల వరకు కొనసాగుతుంది. ఇందుకుగానూ నిర్వాహకులు ఒక్కో ఆటకు రూ.500 నుంచి రూ.2వేల వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాక పేకాట రాయుళ్లకు అవసరమైన మందు, విందులాంటి సకల సౌక్యరాలు కల్పిస్తున్నారు. ఆట ఆడే క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసులను కూడా మ్యానేజ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వారి దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' అన్నచందంగా వర్ధిల్లుతోంది. అయితే పేకాట రాయుళ్లల్లో ఎక్కువగా చోటామోట లీడర్లు, సమాజంలో గుర్తింపు, పలుకుబడి ఉన్న వ్యక్తులే ఉండడంతో పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నట్లుగా తెలుస్తోంది. కేవలం ఫిర్యాదు వస్తేనే పోలీసులు స్పందిస్తున్నారు.

ఆన్‌లైన్‌లోనూ జూదం..
ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో సైతం జూదం కొనసాగుతోంది. అయితే రాష్ట్రంలో ఎనిమిదేళ్ల క్రితమే జూదానికి సంబంధించిన యాప్‌లను ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ పేకాటరాయుళ్లు ప్లేస్టోర్‌లోని ఫేక్ జీపీఎస్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని తమ లొకేషన్‌ను వేరే రాష్ట్రంలో ఉన్నట్లుగా చూపించి మరీ రమ్మీకల్చర్ లాంటి గేమ్‌లకు బానిస అవుతున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడే వారిలో ఎక్కువగా యువకులే ఉండడం గమనార్హం. వారికి గేమ్‌పై అవగాహన లేకున్నా యూట్యూబ్‌లల్లో ఉండే వీడియోలు చూసి నేర్చుకుని క్రమంగా ఈ ఉచ్చులోకి దిగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యే ఈ జూదంపై పోలీసులు ఉక్కుపాదం మోపి కట్టడి చేయాలని జిల్లా వాసులు, బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు



జూదం ఆడేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు. ఎక్కడైనా జూదం ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. జూదం ఆడే వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

– సదయ్య, డీఎస్పీ, ఆసిఫాబాద్

అభివృద్ధికి నిధులు తీసుకొస్తా



ఎంపీ నగేశ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

- ఎంపీ గోడం నగేశ్

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా అభివృద్ధికి కేంద్రం నిధులు తీసుకొస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒడ్డపల్లి గార్డెన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న గుండి వంతెన నిర్మాణానికి, అడ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి నిధుల కోసం కృషి చేస్తానన్నారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యుల నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు విశాల్, మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావ్, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి
రెబ్బెన: దేశంలో మోదీ నాయకత్వాన్ని విశ్వసించి ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీతో గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్లమెంట్ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. గోలేటిలో ఏర్పాటు చేసిన కృతజ్ఞ తసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ తోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని, మూడో సారి ప్రధానిగా నరేంద్రమోదీనే చూడాలని ప్రజలు ఆకాంక్షించారన్నారు. ప్రజలు అందించిన విజయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ కిరణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బం చక్రపాణి, జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు గోలెం తిరుపతి, నాయకులు సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి
ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒడ్డపల్లి గార్డెన్‌లో ఎంపీ నగేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య విషయంలో జిల్లా చాలా వెనకబడి ఉందన్నారు. డిగ్రీ పూర్తి చేసి న తర్వాత విద్యార్థులు ఆపై చదువులకు వెళ్లేందుకు ఏ ఒక్క ఉన్నత విద్యా సంస్థ కూడా అందుబాటులో లేదన్నారు. జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడే కు టుంబాలే అధికంగా ఉన్నాయని, వారి పిల్లలు చదువుకొంటూ కూడా వ్యవసాయంపై ఆసక్తి చూపిస్తున్నారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంటే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వ్యవసాయంలో సాంకేతిక అధునాతన పద్ధతులు నేర్చుకుని ఇ క్కడి రైతులకు కొంత మేలు చేసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావ్, బీసీ యువజన సంఘం నాయకులు గజ్జల లక్ష్మణ్, బొట్టుపల్లి సా యి, ప్రశాంత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతుగా | కలెక్టరేట్ ముట్టడిస్తాం

చింతలమానెపల్లి: జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సాగునీరందించాలని, లేని పక్షంలో రైతులకు మద్దతుగా కలెక్టరేట్ ముట్టడిస్తామని బీఆర్‌ఎస్ రాష్ట నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తుమ్మిడిహేటి, సాండ్‌గాం, రణవెల్లి, కోర్సిని, గూడెం, హుడ్కిలి, లోనవెల్లి, సుర్జాపూర్, జంబుగ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి సాగునీరందించాలన్నారు. కాగజ్‌నగర్ మండలం అంకుషాపూర్‌లో అధికార కాంగ్రెస్ నాయకులు చట్టవిరుద్ధంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ నిర్మిస్తే పచ్చని పల్లెలు కాలుష్యం బారిన పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చింతలమానెపల్లి మండలంలోని ఖర్జవెల్లి నుండి గూడెం వరకు రహదారి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. సమావేశంలో నాయకులు గోమాసె లహంచు, రామగోని నీలాగౌడ్, రామ్ ప్రసాద్, ఆవుల రాజ్‌కుమార్ యాదవ్, నవీన్, నాగపురె బండు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

దాతల ఔదార్యం..

- తాటికమ్మల గుడిసె స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం
- 'సాక్షి' కథనంతో ముందుకొచ్చిన యువత

దహెగాం: వారిది నిరుపేద కుటుంబం. భార్యాభర్తలిద్దరూ పశువులు కాస్తూ జీవనం సాగిస్తుండేవారు. వారికి పక్కా ఇల్లు కూడా లేకపోవడంతో తాటికమ్మల గుడిసె వేసుకుని జీవిస్తున్నారు. దీనిపై గతేడాది 'సాక్షి'లో 'తాటికమ్మల గుడిసెలోనే' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన దాతలు ముందుకు వచ్చి నిత్యావసర సరుకులు అందించారు. అంతటితోనే ఆగకుండా బాధిత కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలని మండల కేంద్రానికి చెందిన యువకులు సంకల్పించారు. తలోఇంత వేసుకుని ఇంటిని నిర్మించి ఇచ్చారు.

అనారోగ్యంతో మృతి చెందిన లస్మయ్య
బోరె లస్మయ్య, శోభక్కకు నలుగురు సంతానం. అందులో ఇద్దరికి వివాహమైంది. లస్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శోభక్క కూలి పనులకు వెళ్తూ ఇద్దరు పిల్లలు మల్లీశ్వరి, రాజేశ్‌ను పోషించుకుంటోంది. ఉన్నతాధికారులు స్పందించి బాధితురాలికి పింఛన్ మంజూరు చేయడంతో పాటు ఇంట్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.



పక్కా ఇంటి ముందు శోభక్క కుటుంబం

పింఛన్ ఇచ్చి ఆదుకోండి

నాభర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లల పోషణభారం నాపై పడింది. కూలీ పనులు చేసుకుంటూ పిల్లల్ని సాకుతున్నా. దాతలు ముందుకువచ్చి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చింద్రు. కానీ అందులో కరెంటు లేదు. నాకు పింఛన్ కూడా అత్త లేదు. పెద్దసార్లు దయ చూపి పింఛన్ మంజూరు చేయించి ఆదుకోవాలి.

– బోరె శోభక్క



అమ్మకు గుర్తుగా.. హరిత పండుగ..

- జోరుగా పాఠశాలల్లో హరితోత్సవం
- ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు
- ఇప్పటికే ఐదు వేల మొక్కలు నాటిన పాఠశాలలు
- స్థలభావంతో తప్పని ఇబ్బందులు

కెరమెరి(ఆసిఫాబాద్): మాతృమూర్తులు తమ పిల్లలను ఎలా సంరక్షించుకుంటారో.. అలాగే ఒక చెట్టు కూడా పర్యావరణాన్ని అలాగే రక్షిస్తుంది. ఇలా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ తల్లుల పేరిట ఒక మొక్కను నాటాలని ఇటీవల 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సూచించారు. తల్లులు చనిపోయిన వారు వారి మాతృమూర్తుల ఫొటోలను తీసుకుని వెళ్లి మొక్కలు నాటాలని.. ఆ చిత్రాలను సామాజిక మాధ్యమంలో పంచుకోవాలని పేర్కొన్నారు. ప్రధాని పిలుపుతో ఆ దిశగా అధికార యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇప్పటికే రాష్ట విద్యాశాఖ వన మహోత్సవం పేరిట పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ప్రస్తుతం జిల్లాలో ఆ కార్యక్రమం ఉద్యమంలా కొనసాగుతోంది. జిల్లాలో 723 ప్రభుత్వ పాఠశాలలు, 16 కస్తూరిబా గాంధీ పాఠశాలలు ఉండగా అందులో సుమారు 45 వేలమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈనెల 9న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం కాగా ఇప్పటి వరకు సుమారు 5 వేల మొక్కలు నాటారు.

కాలుష్య నివారణకు..
ప్రస్తుత కాలంలో చెట్లను నరికి వేస్తుండడంతో కాలుష్య ప్రభావం పెరుగుతోంది. దీంతో వాతావరణంలో సమతుల్యత తగ్గుతుంది. ఈ ప్రభావం భవిష్యత్ తరాలపై తీవ్రంగా చూపే ప్రమాదం ఉంది. ఇప్పుడే భారీ వృక్షాలు అనేక చోట్ల నేలకొరగడంతో వానలు తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. మొక్కలు నాటడమే తమవంతు అనుకున్న అధికారులు ఆ తర్వాత వాటిని గాలికొదిలేస్తున్నారు. దీని వల్ల నాటిన మొక్కల ఆలనా, పాలనా లేక అవి నిర్జీవమై పోతున్నాయి. పరిస్థితిలో మార్పురాకుంటే రానున్న రోజుల్లో గాలిని కూడా కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. దీని నుంచి మేల్కొనేందుకు ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించగా ప్రస్తుత ప్రభుత్వం పేరు మార్చి వనమహోత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తోంది. గతంలో ప్రభుత్వం జిల్లాలో ఉన్న పాఠశాలలతో పాటు ఖాళీ స్థలాల్లో, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల్లో, రహదారుల వెంట మొక్కలు నాటడడంతో కొంతవరకు అటవీ విస్తీర్ణం పెరిగింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ప్రధాని సూచించడంతో రాష్ట విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు నడుం బిగించారు.

స్థల ప్రభావంతో..
జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల(స్థానిక సంస్థలు)ల్లో చాలాచోట్ల స్థల ప్రభావం ఉంది. అనేక గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మినహా ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో స్థల ప్రభావం ఉండండతో అనుకున్న స్థాయిలో మొక్కలు నాటలేకపోతున్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించాలని మనసులో ఉన్నా ఏంచేయలేని పరిస్థితి ఉంది. కాగా కస్తూరిబాగాంధీ విద్యాలయాల్లో విశాలమైన స్థలం ఉండడంతో అధిక మొక్కలు నాటే ఆస్కారం ఉంది. ఈ కార్యక్రమం వానాకాలం ఉన్నంత వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



ఆసిఫాబాద్‌లో మొక్క నాటుతున్న అధికారులు

నాటిన మొక్కలను కాపాడాలి

సృష్టిలో తల్లులు తమ పిల్లలను ఎంత ప్రేమగా కాపాడుకుంటారో..అదే రీతిన నాటిన మొక్కను సంరక్షిస్తే అనుకున్న ప్రతిఫలం చేకూరుతుంది. ప్రతీ విద్యార్థి పాఠశాలల ఆవరణలో తప్పని సరిగా ఒక మొక్కను నాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం జోరుగా సాగుతోంది. కానీ నాటిన మొక్కలను సంరక్షిస్తే పాఠశాలలన్నీ పచ్చని హారంలా కనిపించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉపాధి హామీ అధికారులు ఆయా పాఠశాలలకు మొక్కలను పంపిణీ చేశారు. కాగా అవసరం ఉన్న చోట మొక్కలను కొనుగోలు చేయాలని కూడా ప్రభుత్వం సూచించింది.

ప్రతీ విద్యార్థి మొక్క నాటాలి



పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటాలి. దానికి తల్లి పేరు పెట్టి ఆమెను రక్షించే మాదిరిగానే ఆ మొక్కనూ కాపాడాలి. దీనివల్ల రానున్న కాలంలో పాఠశాల ఆవరణలో అధిక మొక్కలు కనిపిస్తాయి. మొక్కలు అందాన్ని కూడా ఇవ్వడంతో పాటు అనేక విధాలుగా మనకు తోడ్పడతాయి. పర్యావరణ పరిరక్షణతో పాటు స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు అవకాశం ఉంది.

– ఉప్పులేటి శ్రీనివాస్, సెక్టోరల్ అధికారి

క్లుప్తంగా

చికిత్స పొందుతూ వివాహిత మృతి


చందన (ఫైల్)

భీమారం: పురుగుల మందు తాగిన వివాహిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్సై రాములు కథనం ప్రకారం.. మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన అనపర్తి చందన అదే గ్రామానికి చెందిన భర్త జంపయ్యతో రెండేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లయినప్పటి నుంచి భర్త, అత్త లక్ష్మి, మామ కనకయ్య, ఆడపడుచు వెంకటమ్మ ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించేవారు. ఈ క్రమంలో వేధింపులు ఎక్కువ కావడంతో ఈనెల 7న అత్తారింట్లో చందన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబీకులు ఆమెను మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి పంపించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. మృతురాలి తండ్రి దుర్గం తిరుపతి ఫిర్యాదు మేరకు భర్త, అత్తామామలు, ఆడపడుచుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం


హన్మంతు

నెన్నెల: మండలంలోని నందులపల్లికి చెందిన సోమిశెట్టి హన్మంతు అదృశ్యమైనట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ..హన్మంతు ఈనెల 13న మధ్యాహ్నం 12 గంటలకు మందు స్ప్రే చేసే డబ్బా కొనుగోలు చేసుకొని వస్తానని ఇంట్లో నుంచి రూ.30 వేలు తీసుకొని వెళ్లాడు. ఇప్పటివరకు తిరిగి రాలేదు. భార్య రజిత, కుటుంబ సభ్యులు బంధువుల, చుట్టుపక్క ఇళ్లల్లో వెతికినా ఆ చూకీ దొరకలేదు. భార్య రజిత ఫిర్యాదుతో ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని వలసకూలీ మృతి

మంచిర్యాలక్రైం: ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వలసకూలీ మృతి చెందిన ఘటన జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ కథనం ప్రకారం.. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం రుద్రపూర్‌కు చెందిన లెండుగురి హన్మంతు కుమారుడు చిన్న (19) గత కొంతకాలంగా కుటుంబ సభ్యులతో కలిసి మంచిర్యాలకు వలసవచ్చాడు. రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆదివారం ఉదయం రాజీవ్‌నగర్ అండర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాలు దాటుతుండగా వేగంగా వచ్చిన దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

కొత్త కొత్తగా..

- జీవితం మలుపు తిరిగేది ఇంటర్‌తోనే..
- ఆకర్షణకు గురైతే భవిష్యత్తు ప్రశ్నార్థకమే
- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ప్రణాళికతో ముందుకు సాగితే సక్సెస్
- ప్రారంభమైన ఇంటర్ తరగతులు

జిల్లా	పదో తరగతి ఉత్తీర్ణులు
ఆదిలాబాద్	11000
మంచిర్యాల	8552
నిర్మల్	8823
కుమురంభీం ఆసిఫాబాద్	5325
మొత్తం:	33700



ఆదిలాబాద్‌టౌన్: టీనేజ్ అత్యంత కీలక సమయం.. అంతేకాదు.. జీవితాన్ని మలుపులు తిరిగేవి ఇంటర్ దశనే. అన్ని తెలుసనే ఆలోచనతో విద్యార్థులు తప్పటడుగులు వేస్తారు. ఏమాత్రం తొందరపాటు నిర్ణయాన్ని తీసుకున్నా జీవితం మన చేతుల్లోకి రానంత వెనక్కి వెళ్తుంది. పరాజయం బాటలో నిలుస్తుంది. ఇంటర్‌లో చేరే కొత్తవారు ఎలాంటి ఆకర్షణలు, ప్రలోభాలకు గురికాకుండా ముందుకు సాగితే భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. ఇప్పటికే కళాశాలలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది దాదాపు 33,700 మంది పదో తరగతి ఉత్తీర్ణులయ్యారు. వీరు ఇంటర్ ఫస్టియర్‌లో చేరగా తరగతులు ప్రారంభమయ్యాయి.

ఆకర్షణలకు లోనైతే..

ఇంటర్ విద్యార్థులు ఆకర్షణలకు లోనవుతుంటారు. ఈదశలో అందరికి చదువే తొలి ప్రాధాన్యత కావాలి. తమజీవితం అల్లరి పాలయ్యేలా ఉండకూడదు. సినిమాల్లో చూపించినట్లుగా కాలేజీకి డుమ్మా కొట్టడం, హీరోయిజం కాదనే విషయాన్ని తప్పనిసరిగా తెలుసుకోవాలి. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లిన మాదిరిగానే కళాశాల తరగతులకు హాజరుకావాలి. పాఠ్యాంశాలపై దృష్టిపెట్టాలి. లెక్చరర్లు ఇచ్చే నోట్స్ ఎప్పటికప్పుడు రాసుకోవాలి. పోటీ పరీక్షలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలి.

చదువుపై శ్రద్ధ పెట్టాలి



ఇంటర్‌లో చేరిన విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. తెలిసీ తెలియని వయస్సులో పెళ్లి చేసుకుంటే జీవితం నాశనం అవుతుంది. అనాలోచిత నిర్ణయాలతో భవిష్యత్తు అంధకారంలో వెళ్తోంది. ఈ దశనే విద్యార్థికి మలుపు.

– డాక్టర్ క్రాంతికుమార్

చెడు వ్యసనాలకు గురికావొద్దు

ఇంటర్‌లో చేరే విద్యార్థులకు చెడు వ్యసనాలకు గురి కావొద్దు. విద్యార్థులను ప్రభావితం చేసేది స్నేహం. చదువుపై ఇష్టం, ప్రజలపై గౌరవం, సమాజంపై అవగాహన, లెక్చరర్లపై సదాభిప్రాయం ఉన్నవారితో స్నేహం చేయాలి. అలాంటి దృక్పథంతోనే ముందుకు సాగాలి. లేదంటే చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉంది. సిగరేట్లు, గుట్కాలు, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడితే జీవితం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం లేకపోలేదు. పరిచయం ఉన్నవారు, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియా ద్వారా చాటింగ్ చేయొద్దు. అశ్లీలత వైపు మనస్సు మళ్లితే అంతే సంగతి. పార్టీలు, వేడుకల పేరుతో స్నేహితులు చెడుదారుల వైపు తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయి. వీటితో జాగ్రత్తగా ఉండాలి.

లక్ష్యసాధన కోసం ముందుకు



విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను నెరవేర్చుకోవాలి. తల్లిదండ్రుల ఆశయసాధన కోసం ముందుకు సాగాలి. ప్రేమ, సినిమా, షికార్లకు ఆకర్షితులు కావొద్దు.

– భగవాండ్లు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

అంతా తెలుసనే ధోరణితో..



ఇంటర్ విద్యార్థులు అంతా తెలుసనే ధోరణిలో వ్యవహరిస్తారు. ఒక్కసారి పంజరం నుంచి విడుదలైన పక్షుల్లా అనుభూతి పొందుతారు. అప్పుడే వారి ఆలోచనల్లో మార్పులు వస్తాయి. చెడు వ్యసనాలకు అలవాటుపడడం, కళాశాలకు డుమ్మా కొట్టడం చేస్తుంటారు. తల్లిదండ్రులు, పోషకులు పిల్లల తీరును పర్యవేక్షించాలి.

– డాక్టర్ ఓంప్రకాశ్, సైకియాట్రిస్ట్

తల్లిదండ్రులు గమనించాలి



ఇంటర్, డిగ్రీ దశల్లోనే విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలు అలవాటుపడతారు. సరదాగా మొదలై బానిసలుగా మారుతారు. వీటిని నియంత్రించేందుకు యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేశాం. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి. ఆడపిల్లల్ని ఇబ్బందులకు గురిచేస్తే డయల్ 100కు సమాచారం అందించాలి. డ్రగ్స్‌కు ప్రోత్సహించినా, విక్రయించినా చర్యలు తీసుకుంటాం.

– ఎల్.జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ

అ'పూర్వ' సమ్మేళనం



లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974–75 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. స్థానిక కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 50 ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట చేరి ఒకరికొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. చిన్ననాటి గుర్తులను నెమెరువేసుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. ఆర్గనైజర్లు చుంచు సదానందం, ప్రకాశ్, జీవన్‌రావు, జగదీశ్, శంకర్, ప్రభాకర్, కాశినాథం, సంధ్యారాణి ఆండాలమ్మ పాల్గొన్నారు.



జైపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1988–89 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 36 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. పాఠశాలలో ఆదివారం నిర్వహించిన అపూర్వ సమ్మేళనానికి వారు హాజరయ్యారు. ముందుగా ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం అనంతరం యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమెరువేసుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

నూతన గనులకు కృషి

- ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్‌గురుడే

శ్రీరాంపూర్: సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్‌గురుడే తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంఎం గార్డెన్‌లో ఆదివారం బీఎంఎస్ 28వ ద్వైవార్షిక మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల హక్కులు, సదుపాయాల కోసం బీఎంఎస్ కృషి చేస్తోందన్నారు. సంస్థ పరిరక్షణ కోసం పాటుపడుతామన్నారు. నూతన బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని కోరారు. అప్పుడే కొత్త గనులు వస్తాయన్నారు. తద్వారానే సంస్థ మున్ముందు మనుగడ సాధిస్తుందన్నారు. బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు ఆశీస్‌మూర్తి, నాయకులు రాంమోహన్, మాధవ్ నాయక్, మండ రమాకాంత్, బ్రాంచి ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

బీఎంఎస్ కేంద్ర కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదగిరి సత్తయ్య మళ్లీ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యతిపతి సారంగపాణి, ఉప ప్రధాన కార్యదర్శిగా పి.వేణుగోపాల్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చాట్ల అశోక్, కారంపూడి శ్రీనివాస్‌రాజు, బానోత్‌రాంసింగ్, కార్యదర్శిగా రవీందర్, అనుప రమేశ్, రాగ రాజేందర్, జీడి ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.వినయ్‌కుమార్, అయిలవేని శ్రీనివాస్, చెట్టు వీరన్న, ఊరవకొండ తిరుపతి, కోశాధికారిగా ఆకుల హరిణ్ ఎన్నికయ్యారు.

ఏసీపీ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న దళిత మహిళలు


భీమారం: మండలంలోని ఆరెపల్లి గ్రామంలో దళిత రైతులు ఆది వారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు చిత్రపటానికి క్షీరా భిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దికల్ శివారులో ఏళ్లుగా సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న 30 ఎకరాలను అక్రమంగా పట్టా చేసుకున్న చెర్కు సరోత్తం రెడ్డి, కట్ట నాగరాజు, మహేశ్వర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి తమకు ఏసీపీ అండగా నిలిచారన్నారు. ఆయనకు రుణపడి ఉంటామన్నారు.

మైనింగ్ స్టాఫ్ కమిటీ ఎన్నిక


ఎన్నికైన ఎస్సార్పీ 3, 3ఏ గని మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ 3, 3ఏ గని పిట్ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ(ఏఐటీయూసీ)ని ఆదివారం ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా మోహన్‌దాస్, పిట్ కార్యదర్శిగా చిలుముల క్రాంతి కుమార్, అసిస్టెంట్ కార్యదర్శిగా మొహమ్మద్ మోసిన్, షిఫ్ట్ కార్యదర్శులుగా ఏ రిలే–విష్ణు, బీ రిలే– ప్రభు, సీ రిలే –వంశీ, డీ రిలే– దిలీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సాయికుమార్, కళ్యాణ్, అభిలాష్, ప్రసాద్ ఎన్నికయ్యారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య, బ్రాంచి కార్యదర్శి ఎస్కె బాజీసైదా, యూనియన్ బాంచి ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సహాయ కార్యదర్శి కొమురయ్య, మైనింగ్ స్టాఫ్ ఏరియా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి మారుపెల్లి బాపు పాల్గొన్నారు.

బీఎంఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసరాజు


శ్రీనివాసరాజు

బెల్లంపల్లి: బెల్లంపల్లికి చెందిన కారంపూడి శ్రీనివాస్‌రాజు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) సెంట్రల్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. శ్రీరాంపూర్‌లో ఆదివారం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ 28వ ద్వైవార్షిక సమావేశం నిర్వహించారు. మందమర్రి ఏరియా శాంతిఖని గనిలో డెప్యూటీ సూపరింటెండెంట్ గ్రేడ్–ఏగా పని చేస్తున్న శ్రీనివాసరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మందమర్రి ఏరియా బీఎంఎస్ సింగరేణి విభాగం ఉపాధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి ప్రదీప్, గని అధికారులు తదితరులు ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతున్న నిందితుడు

మంచిర్యాలక్రైం: జిల్లాకేంద్రంలో ఈనెల 13న అత్తను కత్తితో పొడిచి చంపిన అల్లుడు ఆపై గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. మద్యం మత్తులో గొంతు కోసుకొని రక్తపు మడుగులో ఉన్న బగవంతంవాడకు చెందిన నిందితుడు వెంకటేశ్‌ను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ఆదివారం చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడి ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు తెలిపారు.

నిందితుడిపై చర్యలు తీసుకోవాలి


వివరాలు వెల్లడిస్తున్న నాయకులు, బాధితులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి భూడిదగడ్డ బస్తీలో దళిత ఒంటరి మహిళపై దాడి చేసి, ఆమె తల్లిదండ్రులను కులం పేరుతో దూషిస్తున్న నిందితుడిపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లిలో దాడికి గురైన దళిత మహిళల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఏసీపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరి మహిళ ఎర్ర లావణ్యతో సంతోష్ తరచూ గొడవకు దిగి దాడి చేస్తున్నాడని ఆరోపించారు. ఆమె ఇంటి స్థలాన్ని కబ్జా చేయడానికి సంతోష్ ఆమె తల్లిదండ్రులను కులం పేరుతో దూషించి అవమానించారని పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదుతో సంతోష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేశారని తెలిపారు. సాక్ష్యం చెప్పకుండా నిందితులు బెదిరిస్తున్నారని, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని కోరారు. బాధితులు లావణ్య, లక్ష్మీ,ప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని రెండు గేదెలు మృతి


మృతిచెందిన గేదెలు

సారంగపూర్: ఆర్టీసీ బస్సు ఢీకొని రెండు గేదెలు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదిలాబాద్ వైపు నుంచి నిర్మల్ వస్తోంది. మేతకు వెళ్లిన గేదెల మంద రోడ్డుకు పక్క నుంచే గ్రామంలోకి వెళ్తున్నాయి. మండలంలోని చించోలి(బి) సమీపంలోని మహబూబాఘాట్స్ వద్ద వేగంగా వచ్చిన బస్సు ఢీకొంది. నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్‌కు పశువైద్యుడు విజయ్, ఇదే గ్రామానికి చెందిన రైతు జాదవ్ ఇంధల్‌కు చెందిన రెండు గేదెలు అక్కడికక్కడే మృతిచెందగా మరో రెండింటికి తీవ్రగాయాలయ్యాయి. మరికొన్నింటికి స్వల్పగాయాలయ్యాయని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. బస్సు డ్రైవర్ పరారీ ఉన్నారని పేర్కొన్నారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బైక్ మెకానిక్‌పై దాడి

మంచిర్యాలక్రైం: జిల్లాకేంద్రంలోని హమాలివాడకు వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో బైక్ మెకానిక్‌పై ఆదివారం పలువురు దాడికి పాల్పడ్డారు. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. స్థానిక గాంధీనగర్‌కు చెందిన మంగరాజు అశ్విన్(36) బైక్ మెకానిక్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం మంచిర్యాలకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా పాత కక్షలతో తన స్నేహితుడైన దీపక్ మరికొందరు కలిసి అండర్ బ్రిడ్జి వద్ద కాపుకాసి కర్రలతో దాడి చేశారు. అశ్విన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు.. ఆస్పత్రికి వెళ్లి వివరాలు సేకరించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'ఆర్కే 7 గనిని ఓసీపీగా మార్చే కుట్ర'

శ్రీరాంపూర్: ఓపెన్ కాస్ట్ గనిగా మార్చే కుట్రలో భాగంగానే ఆర్కే 7 గనికి ఫారెస్ట్ లీజు అనుమతులు తీసుకోకుండా కంపెనీ అధికారులు వ్యవహరించారని హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. నస్పూర్–శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్కే 7 గని దుస్థితికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. గనుల లీజు, వాటి ప్లానింగ్ చూసేందుకు ప్రాజెక్టు ప్లానింగ్‌కు ఒక డైరెక్టర్, ముగ్గురు జీఎంలు, ఎస్టేట్స్ జీఎం ఇతర సుమారు 50 మంది అధికారులు ఉంటారని, వీరంతా ఎందుకు నిర్లక్ష్యం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సారయ్య, కార్యదర్శి అనిల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

లీజును పునరుద్ధరించాలి

శ్రీరాంపూర్: ఆర్కే 7 గని ఫారెస్టు లీజును సత్వరమే పునరుద్ధరించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచి కార్యదర్శి ఎస్కె బాజీసైదా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫారెస్ట్ భూమి లీజు ఇవ్వడంలో జాప్యం కారణంగా గని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. 2020 నాటికి పాత లీజు పూర్తయిందని, రెన్యూవల్ ముందుగా 2018లో కంపెనీ దరఖాస్తు చేసుకుందని, ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా ఉత్పత్తిని నిలిపివేయాలని లేఖ పంపడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై తమ యూనియన్ సింగరేణి చైర్మన్ అటవీశాఖ ముఖ్య అధికారులతో చర్చిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామని తెలిపారు.

అటవీ అధికారులపై కేసు నమోదు చేయాలి

కోటపల్లి: పత్తి చేనులో గడ్డి మందు కొట్టి మొక్కలు చంపిన అటవీ అధికారులపై కేసు నమోదు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం డిమండ్ చేశారు. మండలంలోని బొప్పారం గ్రామంలో పోడు సాగుదారులు రాజేశ్, ప్రశాంత్, సురేశ్, శంకర్‌కు చెందిన పత్తి చేన్లలో గడ్డిమందు కొట్టగా ఆదివారం ఆయన పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఇప్పటికే చాలాసార్లు సాగుదారుల జోలికి వెళ్లొద్దని చెప్పినా అటవీ అధికారులు దాడులు చేస్తున్నారని తెలిపారు. గిరిజనులకు చెందిన రాజేశ్‌కు హక్కుపత్రం ఉన్నా కంచెను తొలగించి పత్తి చేనుకు గడ్డిమందు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

వేజ్ ప్రొటక్షన్ కల్పించాలి

- సర్ఫేస్ జనరల్ మజ్దూర్ నిబంధనలపై సీనియర్ కార్మికుల పెదవి విరుపు
- ఈ నెల 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అన్ని కేటగిరిలకు వర్తించినా ప్రయోజనం శూన్యం


గనిలో పని చేస్తున్న సపోర్టుమెన్లు (ఫైల్)

శ్రీరాంపూర్: సింగరేణిలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ల భర్తీలో వేజ్ ప్రొటక్షన్ కల్పించాలని సీనియర్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఇన్నాళ్లు ఖాళీల కోసం వేచి అండర్‌గ్రౌండ్‌లోని అన్ని కేటగిరీ కార్మికులకు నేడు కంపెనీ ఇచ్చిన దీని నోటిఫికేషన్ ఏమాత్రం రుచించడం లేదు. ఆశపడి భంగపడ్డామని కార్మికులు వాపోతున్నారు. అన్ని ఏరియాల్లో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ల భర్తీకి కంపెనీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. పెద్ద ఏరియా అయిన శ్రీరాంపూర్‌లో మొత్తం 108 ఖాళీలు సూచించింది. వీటికి ఈనెల 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

అన్ని కేటగిరీలకు అవకాశం..

మొదటిసారిగా అండర్ గ్రౌండ్‌లో పనిచేసే అన్ని రకాల కేటగిరీల వారికి సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు అవకాశం కల్పించారు. ఇంతకు ముందు కేవలం అండర్ జనరల్ మజ్దూర్ వారికే అవకాశం ఉండేది. మిగతా కేటగిరీలకు వారికి లేదు. దీనిపై ఇటీవల గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యంతో మాట్లాడి అన్ని కేటగిరీల వారికి అవకాశం కల్పించాలని కోరారు. కంపెనీ మైనింగ్‌స్టాఫ్, ట్రేడ్స్‌మెన్‌లను మినహాయించి మిగిలిన అన్ని కేటగిరీల వారికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. చాలామంది యువ కార్మికులు ట్రామర్, ఎస్‌డీఎల్ ఆపరేటర్, కోల్‌కట్టర్, సపోర్టుమెన్ల యాక్టింగ్‌లు చేస్తున్నారు కాని ఆయా కేటగిరీల్లో చేరడానికి లెటర్లు తీసుకోవడానికి అయిష్టత చూపుతూ జనరల్ మజ్దూర్లుగా ఉంటున్నారు. దీంతో చాలా ఖాళీలు మిగులుతున్నాయి. కారణం సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్లు పడితే ఆయా కేటగిరీ వారికి అవకాశం లేకపోవడమే. ఈక్రమంలో కంపెనీ అన్ని కేటగిరీల వారికి అవకాశం కల్పిస్తే వారు చేరుతారని ఆశించి ఉత్తర్వులు ఇచ్చింది.

ఆర్థికంగా నష్టమే..

అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు వస్తే సీనియర్ కార్మికులకు, ఇతర కేటగిరీల వారికి ఆర్థికంగా నష్టం వస్తుంది. నెల వేతనంతోపాటు భవిష్యత్తులో పెన్షన్, గ్రాట్యూటీలో భారీ నష్టం వస్తుందని కార్మికులు పేర్కొంటున్నారు. సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు కంపెనీ అందరికి అవకాశం కల్పించిన దాన్ని సద్వినియోగం చేసుకోకుండా కంపెనీ నిబంధనలు ప్రతిబంధకంగా మారాయి. 1వ కేటగిరీ కావడం, అండర్‌గ్రౌండ్ నుంచి ఎవరు వచ్చి చేరిన వారి పాత వేతనం రాదు. బేసిక్ ప్రొటక్షన్ కల్పించకపోవడంతో సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌కు వస్తే ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. అండర్‌గ్రౌండ్ జనరల్ మజ్దూర్లకు మాత్రమే ప్రయోజకారిగా ఉత్తర్వులు ఉన్నాయి. అండర్ గ్రౌండ్‌లో 5వ కేటగిరీలో పని చేస్తున్న కార్మికుడు మజ్దూర్‌గా చేరితే అతనికి మొదటి కేటగిరీ వేతనమే ఇస్తారు. అప్పటి వరకు ఇంక్రిమెంట్లు ఉంటే వాటిని మొదటి కేటగిరీ వేతనంను కలిపి బేసిక్‌ఫిక్స్ చేస్తారు. రూ.వేలల్లో వేతనం తగ్గిపోతుంది. అతనికి ప్రమోషన్ వచ్చుడేమో కాని వేతనం ప్రకారం చూస్తే డీ ప్రమోట్ అయినట్లేనని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కంపెనీ వేజ్‌ప్రొటక్షన్ కల్పించి వీటిని భర్తీ చేయాలని సీనియర్ కార్మికులు పేర్కొంటున్నారు.